కాంగ్రెస్‌ను నమ్మితే కారుచీకట్లు..

ధరణి ఎత్తేస్తే భూ కొట్లాటలు

● హస్తం పార్టీపై అన్నదాతల ఆగ్రహం ● బీఆర్ఎస్‌కే అండగా నిలుస్తామని స్పష్టం

సమైక్య పాలనలో పడావుబడ్డ భూములు స్వరాష్ట్రంలో పచ్చని పంటపాలాలతో కళ కళ లాడుతుండగా, జీర్ణించుకోలేని కాంగ్రెస్ కుట్రలకు తెరలేపుతున్నది. మూడు గంటల కరెంట్ అంటూ.. 10 హెచ్‌పీ మోటర్లంటూ ఆగం చేస్తుండగా, రైతాంగం మండిపడుతున్నది. సాగునీరు, 24 గంటల కరెంట్, రైతుబంధు ఇచ్చి.. ధరణితో భూములకు భద్రత కల్పించి అన్నదాతకు అండగా నిలిస్తే.. ఎన్నికల వేళ వచ్చి పరేషన్ చేస్తున్నదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. కరెంట్‌పై పూటకో మాట మాట్లాడడం, ధరణిని ఎత్తేస్తామని చెప్పడం, రైతుబంధు దుబారా అనడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నది. కాంగ్రెస్‌ను నమ్మితే కారు చీకట్లేనని.. ధరణి ఎత్తేస్తే భూముల కొట్లాటలు తప్పవని భయపడుతున్నది. ఈ నేపథ్యంలో ఉనురు తీసే 'హస్తం'ను తగిన గుణపాఠం చెబుతామని.. ఉపాధికి భరోసానిచ్చిన బీఆర్ఎస్ సర్కారుకు అండగా నిలుస్తామని తెగేసి చెబుతున్నది.

10 హెచ్‌పీ మోటర్లు పెడితే నాశనమే..

కౌటాల, నవంబర్ 29 : తెలంగాణ సర్కారోళ్లు ఇస్తున్న 24 గంటల కరెంట్‌తో రంది లేకుంట ఎవుసం చేసుకుంటున్నం. 3,5 హెచ్‌పీ మోటర్లు సక్కగా నడుస్తున్నయి. పంటకు సరిపడా నీళ్లందుతున్నాయి. ఒకవేళ ఈ మోటర్లు కాలిపోయినా రిపేర్‌కు రూ. ఐదారు వేలల్లోనే అయితది. అదే కొత్తగా 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటే రూ. లక్షదాకా ఖర్చు పెట్టాల్సి వస్తది. రిపేర్‌వ పోతే రూ. 20 వేల దాకా అయితయి. గా మోటర్ వాడితే బావుల్లో నీళ్లింకిపోతయి. ఒకేసారి అందరూ మోటర్లు వేయడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయ్. అసలు ఆ అవసరం ఏమొచ్చింది. ఉన్నది పోగట్టి.. మమ్ముల నాశనం చేద్దామని చూస్తున్న కాంగ్రెస్‌కు గట్ట బుద్ధి చెబుతాం.

- కోవ చరణ్‌దాస్, హెట్టి

ఇప్పుడు కరెంటుకు ధోకా లేదు

కౌటాల, నవంబర్ 29 : తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత 24 గంటల కరంటుతో రందిలేకుండ ఎవుసం చేసుకుంటున్నం. కాంగిరేసోడు మూడు గంటల కరంటు ఇస్తమంటుండు. మూడు గంటల కరంటుతో మాకుమాకుడ తడువదు. ఎవుసం బంద్ చేసుకోవాల్సిందే. గప్పటి సర్కారు వాళ్లు ఇచ్చిన కరంటుతో ఎన్నో తిప్పలుపడ్డం. కరంటు కోసం రాత్రి పగలు పొలాల దగ్గర పండుకోవాల్సి వచ్చేది. కేసీఆర్ సీఎం అయినంక మా బాధలన్నీ పోయినయ్. తిప్పలు లేకుండా పంటలు పండిస్తున్నం. మూడు గంటల కరంటు ఇచ్చే కాంగిరేసోళ్లు మాకు వద్దు. రైతు క్షేమం కోసం ఎల్లకాలం తిప్పలపడుతున్న కేసీఆరే మాకు ముద్దు. కారు గుర్తుకు ఓటు వేస్తం.

- హల్కే జంగా, గుండాయిపేట

ఘర్షణలు, గొడవలు తలెత్తుతాయి..

ఇంద్రవెల్లి, నవంబర్ 29 : కాంగ్రెసోళ్లు ధరణి పోర్టల్‌ను ఎత్తేస్తమంటున్నరు. దీనిస్థానంలో భూమాత తీసుకొస్తమంటున్నరు. ఇప్పటికే వారి హయాంలో పటేల్, పట్వారీ వ్యవస్థతో అవస్థలు పడ్డం. పల్లెల్లో ఘర్షణలు, గొడవలు జరిగేవి. చేతిరాత ద్వారా రికార్డులు ఉండడంతో భూములు తారుమారు అయ్యేవి. పీటన్నింటికి కేసీఆర్ సారు ధరణి పోర్టల్ తీసుకొచ్చి పరిష్కారం చూపారు. ఏ రిజిస్ట్రేషన్ అయినా అరగంటలో పూర్తవుతున్నది. అన్ని రికార్డులు కూడా డిజిటల్ రూపంలో ఉన్నాయి. ఫలితంగా మనం ఎక్కడ ఉన్నా మన భూమిని మొబైల్‌లో చూసుకునే వెసులుబాటు ఉంటున్నది. భూములు వివరాలు ఆన్‌లైన్‌లో ఉండడంతో ఎరువులు, విత్తనాలు కూడా రైతులకు సులువుగా అందించడానికి వీలుంటున్నది. రైతుబంధు, రైతుబీమా డబ్బులు కూడా నేరుగా రైతుల ఖాతాల్లో పడేసాకున్నాయి. ఇంతమంచి ధరణిని రద్దు చేయడం తగదు.

- సోయం భీంరావ్, రైతు, సమక, ఇంద్రవెల్లి మండలం.

ధరణి తీసేస్తే బతుకులు ఆగమే..

మందమర్రి రూరల్, నవంబర్ 29 : కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని తీసేసి రాబందుల రాజ్యం తీసుకొచ్చి దోపిడీ చేయాలని హన్కోంది. గతంలో పటేల్, పట్వారీ వ్యవస్థతో మా భూములు ఇతరుల పేర బదలాయింపు చేయకుండా ఉండడం వల్ల రైతులు అనేక కష్టాలు పడ్డరు. వారికి కూడిన రెవెన్యూ విధానం అందరికీ అర్థం అయితుంది. ధరణి వచ్చినంక పట్టా కాళ్లారిగేలా తెలియకుండానే రికార్డులో పేరు హల్చల్ చేసేవారు. దీంతో రైతు తన పేరు హక్కు కోసం కోర్టుకాడ పటేల్, పట్వారీ తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేటోళ్లు. రెవెన్యూ వ్యవస్థ లేన్న సమయంలో బలం ఉన్నోళ్లదే రాజ్యం. అనుభవదారు కాలం పెడితే రైతులు ఎవరికీ కనం పెట్టకుండ భద్రత ఉండదు. రెవెన్యూ రికార్డులో కొలువుదారు అనుభవ దారు కాలం పెడితామని కాంగ్రెస్ అంటుంది. అసలు వారు మళి ఉండే రోజులు లేవు. ధరణి వచ్చిన తర్వాత రైతులు భూములకు భద్రత పట్టుకొని ఆ మళ్లీ పేరుదారుని తెస్తే రైతుల మధ్య గొడవలు జరగడంతో పాటు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తది. కాంగ్రెస్సోళ్ల నోటు తప్పి మాట్లాడుతున్నరు.

-యాదగిరి మల్లేష్, సాదంగంపల్లి,మందమర్రిమండలం

మళ్లీ రోడ్డెక్కాల్సి వస్తది..

దిలావర్‌పూర్, నవంబర్ 29 : సీఎం కేసీఆర్ సారు ధరణిని తీసుకొచ్చిన తర్వాత డిజిటల్ రికార్డులు బాగున్నాయి. మా భూములు ఎక్కడున్నయో సులువుగా తెలుసుకోగలుగుతున్నాం. రైతులకు సంబంధించిన భూమి విస్తీర్ణం ఎవరికీ ఎంత తిందో తెలుస్తున్నది. దీనిద్వారా ఎరువులు, విత్తనాలు కూడా రైతులు సక్రమంగా పొందుతున్నరు. ఎరువులు, విత్తనాల పైనలతో రికార్డులు సక్రమంగా లేకపోవడంతో ఎరువులు, విత్తనాల కొరత ఉండేది. దీంతో పాడ్దంకా, గత కాంగ్రెస్ పాలనలో రైతులు పడ్డ కష్టాలు మరువలేనివి. ఎరువుల కొరత కారు. అందరికీ సరిపోని కారు. దీంతో పాడ్దంకా, రాత్రంగా సీఎంఎస్, ఎరువులు, మందుల దుకాణాల వద్ద పడిగాపులు కాసేవాళ్లం. పోలీసులు వచ్చి పోలీసులతో జాగారం చేసేవాళ్లం. ఎక్కడంటే పాడుదళ్లు కూడా పెట్టేవాళ్లం. పనుల వదులుకొని పాడుదళ్లు తీసుకొనేటోళ్లం. మందుల దుకాణాల దొరుకక పోతే దర్నాలు, రాస్తారోకోలు చేసేవాళ్లం. ఇప్పుడు ఆ బాధలు అన్ని తప్పినయ్. ధరణి కల్పించిన రైతులపై గిప్పుడు ఆ బాధలు అన్ని తప్పినయ్. ధరణి కల్పించిన రైతులపై ఉండాల్సింది. కాంగ్రెస్ వాళ్లు గెలువనే లేదు. రైతులపై గిన్ని కుట్రలు చేస్తున్నరు. వాళ్లకి అవకాశం ఇస్తే రోడ్డున పడాల్సిందే.

- హబీస్‌ఖాన్, రైతు, లోలంగ్రామం, దిలావర్‌పూర్ మండలం.

గింత మంచి ధరణిని తీసేస్తరట

కౌటాల, నవంబర్ 29 : తెలంగాణ ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి రైతులకు మేలు చేసింది. భూముల లెక్కలన్నీ సక్కగా చేసింది. అంతకుముందు ఎవరి భూమి ఎవరి పేరు మీదికి మార్చేటోళ్లో తెలిసేది కాదు. ఏదైనా పనిపడి ఆఫీస్‌లకు పోతే తిప్పుకొని సంపేటోళ్లు. లంచం ఇస్తేగాని పనిచేసేటోళ్లు కాదు. గడే ధరణితో ఎవ్వరికీ రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదు. మీసేవలో స్లాట్ బుక్ చేసుకొని మరుసటి రోజూ పోతే.. రిజిస్ట్రేషన్ అయిపోతంది. గింత మంచి ధరణిని కాంగ్రెసోళ్లు తీసేస్తమని చెబుతున్రు. గాళ్లను నమ్మితే మళ్లా పట్వారీల వ్యవస్థ వస్తది. రైతులు బతుకులు మళ్లా ఆగ్గమైతయ్.

- పోరెడ్ రమేశ్, జనగాం

భూములకు రక్షణ ఉండదు..

సొనాల, నవంబర్ 29 : ధరణి ఉంటే కాంగ్రెసోళ్లకు ఏం నష్టం. ఎందుకు తీసేయాలని హన్కున్నరు. గా మూడు గంటలతో పంటలు పండుతయా. రైతులు మంచిగా బతుకుడు కాంగ్రె సోళ్లకు ఏమాత్రం నచ్చుతలేదేమో. గతంలోనే పంటలు పండక అష్టకష్టాలు పడ్డం. తెలంగాణ వచ్చి.. కేసీఆర్‌సీఎం అయినంక రైతుల బాధలు తీర్చిండు. ఎవుసానికి 24 గంటల కరెంటిస్తు న్నడు. నచ్చినప్పుడు నీళ్లు పెట్టుకుంటున్నం. రంది లేకుంట పంటలేసుకుంటున్నం. ఈ సారి నేను మంచి సాగు చేస్తున్న. పంట మంచిగుంది. కాంగ్రెసోళ్లను నమ్మి బాధపడ్డది వాలు.. వాళ్లు మాకు అవసరమే లేదు. గాళ్ల పాటలు పట్టుకుంటే మళ్లా అప్పుల పాలవుడే.

- రోహిణేప్రభాకర్, తాటిపల్లి

మళ్లా దుబాయి..బొంబాయి బతుకపోవుడే..

లక్షెట్టిపేట, నవంబర్ 29 : ఎవుసానికి 3 గంటల కరెంట్ ఇస్తామని పెద్దోడు ఎంత విడ్డూరంగా అనిపిస్తుందంటే అసలు తెలివి తండి మాట్లాడుతున్నాడా లేక మతి భ్రమించి మాట్లాడుతున్నాడా అర్థం అయితలేదు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారం తున్నాడా రేవంత్‌రెడ్డి అర్థం అయితలేదు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారం లోకి వస్తే పంటలు మొత్తం ఎండిపోతాయి. భూములు మొత్తం బీడు వడుతయి. మూడు గంటల కరెంట్ ఇస్తే ఒక్క మడి కూడా తడువది ఉన్న పొలం మొత్తం ఎండిపోతది. ఒక ఏడాది హాసి రైతులు వ్యవసాయం చేసుడు పక్కన పెట్టి భూమిని బీడుగా ఉంచి మళ్లీ మళ్లీ నాలీ చేసుకునేందుకు దుబాయి... బొంబాయి బాట పడుతడు. ఆడ ఇచ్చే 3 గంటల కరెంట్‌కు 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలంటే టుంబ్రు అనలు ఆ మోటర్ పెట్టుకుంటే బాయిల నీళ్లు ఉంటయా. ఒకటిన్నర పోయి ఒక్కసారి పోయి వచ్చే ట్రాన్స్‌ఫార్మర్లు అవుతుడా, కుంటే పది మంది రైతులు ఒక్కసారి తీసుకోవాలంటే ఎన్ని పైసలు అయితయ్ సీఎం కేసీఆ రైతులు ఆ మోటర్ పెట్టి బువ్వ తినడానికి పోయి వచ్చే నరికి బాయిల అయితయ్ సీఎం కేసీఆ కూడా కాలిపోతది. అప్పుడు దాన్ని కేటీఫ్యాలలంటే ఎన్ని పైసలు అయితయ్ సీఎం కేసీఆ అర్ ఉన్నంతన్క కాలం రైతులు సంతోషంగా ఉంటరు అందుకే ఈసారి కూడా సీఎం కేసీఆ కిసే గెలిపించుకుంటాం. కారు గుర్తుకే ఓటు వేస్తాం.

-దొప్పదండి సత్యయ్య, రైతు, రంగపేట

10 హెచ్‌పీ మోటర్లు కాలుతాయ్..

దండేపల్లి, నవంబర్ 29 : కాంగ్రెస్ నాయకులు 10హెచ్‌పీ మోటర్లతో 3 గంటల కరెంటు బాలు అంటున్నారు. 10 హెచ్‌పీ మోటర్లను బోర్లను బాయిలో దింపితే నీళ్లను ఒక్కసారిగా గుంజతయి. ఆ తర్వాత కాలుతయ్. ఎవుసం తెలియని మోటర్లు కాలుతయ్. ఎవుసం చేసే మాటలు నాయకులు మోసం చేసే మాటలు మాట్లాడుతున్నారు. కాంగ్రెసోళ్ల మాటలకు రైతులు అందోళన నెందుకున్నరు. 3 గంటల కరెంటులో 10హెచ్‌పీ మోటర్లు పెడితే ట్రాన్స్‌ఫార్మర్లు ఆగుతయా..? కాంగ్రెసోళ్లకు ఎవుసం గురించి ఏమైనా తెలుసా..? నీళ్లు మాట్లాడుతున్న మాటలకు వాళ్లకు ఓటు ఎవరూ వేయరు. ఎవుసాన్ని పండగ చేసిన సీఎం సారును మేం మరువం. మళ్లా గెలిపిస్తాం.

-ముద్దుల రాజయ్య, రైతు, నంబాల

ధరణి మంచిగున్నది

కౌటాల, నవంబర్ 29 : ధరణి వచ్చినంక మంచిగున్నది. మాకు పాసు పుస్తకం వచ్చింది. మా భూములకు మంచి రికార్డు తయారు చేసిన్రు. ఇంతకు మునుపు ఏదైనా పని కావాలంటే ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరిగి తిరిగి గోస పడేటోళ్లం. కానీ ఇప్పుడు ఎలాంటి బాధలేకుంట అయినయి. ఇప్పుడు ఏం కావాలన్న ఫోన్‌ల అన్నీ చూసుకుంటున్నం. అట్లనే పహాని కావాలన్న కూడా మీ సేవకు పోకుండానే ఎక్కడైనా తీసుకుంటున్నాం. భూమిలు అమ్మినా.. కొన్నా.. మీ సేవలో దరఖాస్తు చేసుకుంటే నిమిషాల్లో పని అయితంది. అదే అప్పుడు అయితే రోజుల తరబడి తిరుగుడు, మధ్యవర్తులకు పైసలిచ్చుడు, గోస గోస ఉంటుండే. ఇప్పుడు మధ్యవర్తుల బాధలేదు, పైసలు ఇచ్చే బాధలేదు. అన్ని సక్కగా ఆన్‌లైన్ లో నిమిషాల్లో అయితన్నయి. అప్పుడు ఎవరి భూమి ఎవరు రాసుకునేటోళ్లో తెల్వకపోతుండే. కానీ ఇప్పుడు ఎవరి భూమి ఎవరు తీసుకునే అవకాశమే లేదు. ఇంత సౌలత్ ఉన్న ధరణిని కాంగ్రెస్ నాయకులు రద్దు చేస్తామనడం వాళ్ల మూర్ఖత్వం. అందుకే తెలంగాణ సర్కారే ఉండాలి.

- కుత్తరమారి శేషరాం, గుండాయిపేట

ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటయా..?

కడెం, నవంబర్ 29 : మూడు గంటల కరెంట్‌తో రైతులకు తిప్పలు తప్పవు. కాంగ్రెస్సోళ్లు, రేవంత్‌రెడ్డి అవగాహన లేని మాటలతో ఆగం చేస్తున్నరు. మరోసారి మోసం చేయాలని చూస్తున్నరు. ఇప్పటికే పదకొండు సార్లు అవకాశమిచ్చినప్పుడే వారు ఏమి చేయలేక పోయారు. గిప్పుడు మళ్లీ అవకాశం ఇవ్వాలని వస్తున్నరు. ఆ మాత్రం తెలియని పార్టీని రైతులు, ప్రజలు గెలిపిస్తే డిల్లీ వాళ్లు చెప్పిన మాటలు వింటూ మన రైతులను ఇరుకున పెడతరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకొని మూడు గంటల కరెంట్‌తో వ్యవసాయం చేయడం నేను ఎక్కడా చూడలేదు. అలా చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటయా? తీగలు ఉంటయా? మా చేలు, పొలాలు పారుతయా? అవగాహన లేని కాంగ్రెస్ పార్టీ నట్టేట ముంచుతది.

- సంగ పోశన్న, రైతు, పెద్దూర్, కడెం మండలం.

3 హెచ్‌పీకే ఇయ్యలేదు.. 10 హెచ్‌పీకి ఎలా ఇస్తరు..

దిలావర్‌పూర్, నవంబర్ 29 : కాంగ్రెస్ పార్టీ పాలనలో 3 హెచ్‌పీ మోటర్లకే కరెంట్ సక్కగ ఇయ్యలేదు. గిప్పుడు 3 గంటల కరెంటిచ్చి 10 హెచ్‌పీ మోటర్లు నడపమంటే ఎలా నమ్మేది. నాడు ఎండాకాలం వచ్చిందంటే చేతికందే దశలో ఉన్న నువ్వు, సజ్జ, జొన్న పంటలు కరెంట్ లేక వట్టి పోయిన రోజులు గుర్తు కొస్తున్నయి. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతది. 10 హెచ్‌పీ మోటర్లు వాడుమని అంటున్నడు. అది ఎలా సాధ్యమో ముందుగా రైతులు చెప్పాలి. మోటర్లు కాలిపోయి, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతాయి. ఆ పార్టీల నాయకులకు రైతులు ఆర్థికంగా బలోపేతం కావడం ఇష్టం లేదు. 24 గంటల కరెంటిచ్చే కేసీఆర్ ప్రభుత్వమే మళ్లీ రావాలి.

- ముత్యం, రైతు, లోలంగ్రామం, దిలావర్‌పూర్ మండలం.

మూడు గంటల కరెంటుతో మడి కూడా తడువదు..

ఇంద్రవెల్లి, నవంబర్ 29 : కాంగ్రెస్ పార్టీ ఇస్తామంటున్న మూడు గంటల కరెంటుతో ఒక్క మడి కూడా తడువదు. గతంలో కాంగ్రెసోళ్లు నాలుగు గంటలు ఇస్తేనే పంటలు ఎండిపోయినవి. ఇప్పుడు మూడు గంటలు ఇస్తామని ముందుకొచ్చారు. వారి అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు నష్టపోవడం మనహా ఏమి లేదు. మళ్లీ మేము కష్టపడడానికి, నష్టపోవడానికి సిద్ధంగా లేము. సీఎం కేసీఆర్ సారు ఇస్తున్న 24 గంటల కరెంటుతో సాగు పండుగలా మారింది. ఎప్పుడంటే అప్పుడు మోటర్లు ఆన్ చేసుకుంటున్నం. ఇగ, కాంగ్రెస్ నాయకులు 10 హెచ్‌పీ మోటర్లు కూడా పెట్టుకోమంటున్నరు. ఇప్పటికే 3,5 హెచ్‌పీ మోటర్లు వాడుతున్నం. వాటిని తుక్కుక వేయడం తప్పితే ఏం లాభం లేదు. ఇప్పుడు 10 హెచ్‌పీ మోటర్లు కొనాలంటే లక్ష రూపాయలు అవుతాయి. ఆ డబ్బులు కాంగ్రెస్ నాయకులు ఇస్తరా, కాంగ్రెస్ వచ్చేది లేదు. నచ్చేది లేదు.

- పవార్ కామాజీ, రైతు, మచ్చాపూర్, ఇంద్రవెల్లి మండలం.

జనరేటర్లు తెచ్చుకోవాల్సి వస్తది..

సొనాల, నవంబర్ 29 : కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటిస్తమంటున్నరు. మూడు గంటల కరెంటుతో నీరు పారదు. పారినా పొలం తడిచిన చోటే తడుస్తది. మిగతా పొలం అంతా వట్టిపోతది. ఇగ, డీజల్ ఇంజిన్లు, జనరేటర్లు కొనుక్కోవాల్సి వస్తది. వీటికి అదనంగా డబ్బులు వెచ్చించాల్సి వస్తుంది. వీటి రిపేర్లకు కూడా డబ్బులు బాగానే అవుతాయి. ఇంకా, కాంగ్రెస్ నాయకులు ఇంకా, 10 హెచ్‌పీ మోటరు కొనుక్కోవాలని చెబుతున్నరు. వీటన్నింటికి డబ్బులు ఎవరిస్తరు. ఇప్పుడు సీఎం కేసీఆర్ సారు ఇచ్చే 24 గంటల కరెంటే బాగున్నది. కరెంటు నిత్యం ఉండడంతో మా వీలున్న సమయంలో నీటి పారకం పెడుతున్నాము. ఈ పద్ధతే బాగుంది. కేసీఆర్ సారుకే మా మద్దతు ఎప్పటికీ ఉంటుంది. కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే కరెంటు ఇచ్చేది తెల్వదు, ఇవ్వంది తెల్వదు.

- తుల గణేశ్, యువ రైతు, సొనాల మండలం

మూలకూడా తడవదు

దండేపల్లి, నవంబర్ 29 : ఎన్నికల ముందు 3 గంటల కరెంటు అంటూ మోసం చేయడానికి వస్తున్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నరు. మూడు గంటల కరెంటే అంటే రైతులు ఆగం కావడం ఖాయం. మూడు గంటల కరెంటుతో ఒక్క మూల కూడా తడువదు. గతంలో వచ్చిరాని కరెంటుతో ఎన్నో ఇబ్బందులు పడ్డాం. 10 హెచ్‌పీ మోటర్లు అంటున్నరు. దాని ఖర్చు ఎవ్వరూ భరించాలే. 10 హెచ్‌పీ మోటర్లు బిగిస్తే బోర్లలో ఊట తగ్గుతది. మోటర్లు మోతాదుల పోస్తేనే వచ్చే ఊటను చాలా సమయం చరకు నీరు వచ్చి పాలం పారుతది. కూరగాయల పంట సాగు చేస్తుంటాం. 5 హెచ్‌పీ మోటర్ సరిపోతుంది.

-ఉప్పలపాటి కిషోర్, తానిమడుగు.

భూముల జోలికి వస్తే ఊరుకోం..

దండేపల్లి, నవంబర్29: భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదు. ఇష్టం వచ్చినట్టు చేయాలని కాంగ్రేసోల్లు చూస్తున్నరు. కేసీఆర్ వచ్చినంక ఎక్కడ భూముల పంచాయతీ లేదు. పైరవీ కారుల అవసరం లేదు. భూముల లొల్లులతో కుటుంబాలు విడిపోవడవం లేదు. ఇవన్నీ సరిదిద్దడానికి సీఎం సారు ధరణి తీసుకువచ్చిండు. కాంగ్రెస్ నాయకులు రాగానే ధరణి తీసేస్తాం అంటున్నారు. ప్రశాంతంగా ఉన్న రైతుల కుటుంబాల్లో మళ్లీ గొడవలు కావాలని చూస్తారా.. కాంగ్రెస్ వస్తే మళ్లీ పైరవీకారులు పుట్టుకొచ్చి రైతుల రక్తం తాగుతరు. మళ్లా కేసీఆర్ రావాలే. ఇప్పుడున్న రైతుల పథకాలు అన్ని ఉండాలే. రైతులందరూ సీఎం సారుకు అండగా ఉండాలే.

-మన్నే రాజబింగు, రైతు, నంబాల